సూర్య దినపత్రిక
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
సోమవారం 05 ఫిబ్రవరి 2024
పేజీలు 8

# సమన్వయంతో పని చేయండి.అఖండ విజయం సాధించండి: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- కట్టా సుధాకర్ రెడ్డి దంపతుల చిరకాల స్వప్నం వైయస్సార్ స్మృతి వనం సహకారం.
- మేనకూరులో అట్టహాసంగా వైయస్సార్ స్మృతివనం ప్రారంభోత్సవం.
- నాన్నగారి నాటికల తిరుపతి జిల్లాగా చూడాలని . ఆ జిల్లాకి నేను అధ్యక్షుడిగా కావటం నా అదృష్టం నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి.
- తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నన్ను నియమించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు
- తిరుపతి జిల్లాలో ఏడు నియోజకవర్గాలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రికి గిఫ్ట్ గా ఇవ్వాలి.
- మేనకూరు పంచాయతీకి 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డిది కిలివేటి.
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా అతిరథ మహారథులు.









**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గంలో నాయకులందరూ సమన్వయంతో పనిచేసి అఖండ విజయాన్ని అందించాలని రాష్ట్ర విద్యుత్,అటవీ,భూగర్భ గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు.నాయుడుపేట మండలం ప్రత్యేక ఆర్థిక మండల కేంద్రమైన మేనకూరులో ఆదివారం వైయస్సార్ స్మృతివనం ప్రారంభోత్సవమునకు విచ్చేసిన మంత్రివర్యులకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా. సుధాకర్ రెడ్డి దంపతులు మరియు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది . ముందుగా 17.67 లక్షల రూపాయలతో నిర్మించిన జగనన్న పాలవెల్లువ మహిళా డెయిరీ సహకార సంఘం భవనం ను.23. 94 లక్షల తో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ను.20.80 లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ను.16 లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలను.1.5 కోట్ల రూపాయలతో నిర్మించిన వైఎస్సార్ స్మృతి వనం ను ప్రారంభించిన అనంతరం . స్మృతి వనం వద్ద ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి ప్రజా పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల న్నారు. కట్టా సుధాకర్ రెడ్డి, శ్రీమతి జ్యోతిల చిరకాల స్వప్నం వైయస్సార్ స్మృతివనం మేనకూరులో ప్రారంభించుకోవడం శుభపరిణామమన్నారు. నాయకులు పంతాలకు పోకుండా సమన్వయంతో కలిసికట్టుగా కిలివేటి సంజీవయ్యను గెలిపించుకోవాలన్నారు. పార్టీలో విభేదాలు తావు లేకుండా కలిసికట్టుగా పని చేయాలన్నారు. నాయకులు మధ్య విభేదాలకు తావు లేకుండా మరోసారి తాను విచ్చేసి అందరికీ ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## చంద్రబాబు నీ నిజాయితీని నిరూపించుకో

### .. నేను సచ్ఛీలుడినని సీబీఐ తేల్చింది ... వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) :** కోర్టులో డాక్యుమెంట్లు దొంగతనానికి సంబంధించి తనకు ఎలాంటి సంబంధం లేదని పూర్తి సచ్ఛీలుడినని సీబీఐ తేల్చిందని.. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కూడా తనసచ్ఛీలతను నిరూపించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. నెల్లూరు నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తనపై అవాస్తవ ఆరోపణలు చేశారని సిబిఐ క్లీన్ చిట్ తో వారి నోరు మూతపడిందన్నారు.భువనేశ్వరి యాత్ర చేస్తున్నట్లు నిజం గెలవాలంటే చంద్రబాబు కూడా తన సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు.88 మంది సాక్షుల స్టేట్‌మెంట్లను నమోదు చేశారని అనాడు ఎస్పీ విజయారావు గుర్తించిన నిందితులు ఇద్దరినే సీబీఐ కూడా దోషులుగా నిర్ధారించారన్నారు. పోలీసుల విచారణలో కూడా ఎక్కడా లోపాలు జరగలేదని కూడా వారు స్పష్టంగా చెప్పారన్నారు. తన పాత్ర లేదని

మిగతా 2లో

## జగనన్న మాట కోసమే నరసరావుపేటకు వెళ్లా

- ముస్లిం మైనార్టీలకు సువర్ణ అవకాశం వచ్చింది
- సమిష్టిగా పనిచేసి ఖలీల్ భాయ్ ను శాసనసభకు పంపిద్దాం
- ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్





2లో

సూర్య
సోమవారం 05 ఫిబ్రవరి 2024

# గ్రామీణ వైద్య సేవలు ఉన్నతమైనవి కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజన్ న్యూస్** :వరల్డ్ క్యాన్సర్డే సందర్భంగా గ్రామీణ వైద్యులు సమైక్యత శంఖారావం అవగాహన ర్యాలీ మహాసభలు ఆదివారం విజయవాడలో జరుగుతున్నాయి అనంతరం ఆర్ఎంపి, పిఎంపి లుగా పనిచేస్తున్న వారు కావ్య కృష్ణారెడ్డిని ఆదివారం కలిశారు. కావలి డివిజన్ పిఎంపి అధ్యక్షులు పివి రమణయ్య ఆధ్వర్యంలో తమ హక్కుల సాధనకై వెళుతున్న వారిని అభినందించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ,మధ్య తరగతి ప్రజలకు రాత్రనకా పగలనకా నిరంతరము పి.ఎం.పి.ఆర్.ఎం.పి అందిస్తున్న



ప్రాథమిక వైద్య సేవలు చాలా గొప్పవని వారు చేస్తున్న సేవలు ఎంతో ఉన్నతమైన మైనవి కావలి ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం విజయవాడ వెళుతున్న పిఎంపి, ఆర్ఎంపి గ్రామీణ వైద్యులకు కావ్య కృష్ణారెడ్డి వారికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. బస్సు వరకు వెళ్లి వాళ్లకి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ఎంపీలు, ఆర్ఎంపీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసిలిలో భవనాలన్నీ పునాదులకే పరిమితం





**-భవనాలు కూల్చినా, కలప అన్యాక్రాంతమైనా చర్చలుశూన్యం**

**-చెరువులో చేపలు స్వాహా**

**-సర్పంచ్‌కు సహాయనిరాకరణ**

**-రాజ్యాంగేతరశక్తిదే ఇష్టారాజ్యం**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం వాసిలిలో ఎన్నితప్పిదాలున్నా, ఫిర్యాదులు చేస్తున్నా, పత్రికలు ఘోషిస్తున్నా అధికారులు మాత్రం విచారణలు జరుపుతున్నారే కానీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఆ గ్రామంలో అధికారులకెందుకింత ఉదాసీనత అనేది అర్థం కావడం లేదని పలువురు గ్రామస్థులే వ్యాఖ్యానిస్తున్నారు. ఆగ్రామంలో పాఠశాల,పంచాయతీకార్యలయ, పాలకేంద్ర భవనాలు ధ్వంసం చేసినా, వాటిలో కలపను అన్యాక్రాంతంచేసినా, అందుకు ఎలాంటి అనుమతులు లేకున్నా, ఈభవనాలనుండి తొలగించిన శకలాలను ఎఫ్‌డిఆర్ నిధులతో వేసే రోడ్డుకు తోలినా ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. సమీపంలోని వెంకట్రావుపల్లి, నరసాపురం సమీపంనుండి వందలాది ట్రాక్టర్ల మట్టిని ఎలాంటి అనుమతిలేకుండా తరలించినా, సచివాలయం, ఆర్‌బికె కార్యాలయాల భవనాల పనులు మూడేళ్ళ క్రితం చేపట్టి పునాదులకే పరిమితం చేసినా, ఆభవనాలకు సంబంధించి సిమెంటును అన్యాక్రాంతం చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఇదిలా ఉండగా ఇటీవల ఆగ్రామ చెరువులో దాదాపు 10లక్షల రూపాయల విలువగల చేపలను అక్రమంగా పట్టించి సొమ్ముచేసుకున్నా కూడా ఎవరికీ పట్టలేదు. ఆగ్రామ సర్పంచ్ వైసిపి కాగా ఆమెను దూరంచేస్తూ అదే పార్టీకి చెందిన ఓ వైసిపి నాయకుడు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ ఈభవనాలను కూల్చినా, కొత్తభవనాలు పునాదులకే పరిమితం చేసినా, చేపలను కొల్లగొట్టినా, అధికారులు చూసీచూడనట్లుగా మౌనందాల్చడం, ఏదేని పత్రికల్లో ఈఅంశాలు ప్రచురితమైనపుడు తూతూమంత్రంగా విచారణలు జరపడమే తప్ప ఎలాంటి చర్యలు లేనేలేవు. దాంతోపాటు ఆగ్రామ ఉన్నత పాఠశాలకు 3గదులు దాదాపు 90లక్షల రూపాయలతో మంజూరుకాగా హైస్కూల్లో పనులు ప్రిరంభించిన రెండవరోజే ఆ నాయకుడు నిలిపివేసి గ్రామంలో భవనాలు తొలగించబడిన ప్రాథమిక పాఠశాల ఆవరణలో భవనాల నిర్మాణానికి పనులు ప్రారంభించి అక్కడ కూడా పునాదులకే పరిమితం చేశారు. జాతీయరహదారిపై వాసిలి బస్టాండు వద్ద హైస్కూలు ఉండగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద తరగతి భవనాలు నిర్మించడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానించినా పట్టుబట్టి పనులు ప్రారంభించి సచివాలయం, ఆర్‌బికెల్లాగే పునాదులకే పరిమితం చేశారు. గ్రామంలో సచివాలయం మా5తం మూడేళ్ళుగా ఒక అద్దె భవనంలో నిర్వహిస్తుండగా నెలకు 3వేల రూపాయల అద్దె చెల్లిస్తుండగా ఏడాదికి 36వేలు, ఇప్పటివరకు 1,08,000రూపాయలు చెల్లించారు. కొత్త భవనాలు పునాదులవరకే ఉండడంతో అవి ఎప్పటికి పూర్తవుతాయో, ఈ అద్దె ఇంకెన్నాళ్ళు చెల్లించాలో అంటూ గ్రామస్థులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆగ్రామ దళిత మహిళా సర్పంచ్‌కు ఆనేతకానీ, అధికారులుకానీ, సిబ్బందికానీ సహకరించేపరిస్థితి లేదని, తన సంతకాలు ఫోర్జరి చేశారని, కొన్నిదపాలు ప్రోటోకాల్ పాటించలేదని ఆమె పలుదపాలు జిల్లా,మండల అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేనందున పార్టీ కార్యక్రమాలకు గత కొంతకాలంగా దూరంగా ఉంటూ ఏదో కార్యాలయానికి వెళుతూ ఆమె చేసిన పనులకు కూడా నిధులు రాకుండా ఆనేత అడ్డుపడుతున్నా ఏమీచేయలేక, ఎవరిసహకారం లేక లోలోన మదనపడుతూ ఉంది. పునాదులకే పరిమితమైన భవనాలకు సంబంధించి సిమెంటు ముందుగానే తీసుకొని అన్యాక్రాంతం చేశారని, దాదాపు 20లక్షల రూపాయల నిధులు కూడా పొందారని చెబుతున్నారు. ఈ ఆరోపణలు, సర్పంచ్‌కు సహాయనిరాకరణ , అనుమతిలేకుండా భవనాల కూల్చివేత, కలప అన్యాక్రాంతం, చేపలు కొల్లగొట్టడం తదితరాల గురించి ఆయా సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకెళితే విచారణ జరుపుతాం, చర్యలు తీసుకుంటాం అంటారేకానీ అలాంటి పరిస్థితే కానరావడం లేదు. కొన్నిదపాలు విసిగిపోయిన దళితమహిళా సర్పంచ్ అసలు తనకు ఈ సర్పంచ్ పదవి అవసరమా అన్పిస్తుందని, సిబ్బంది కూడా తనను ఖాతరుచేయడంలేదని, దళితసర్పంచ్‌ననే చులకనగా లెక్కచేయడం లేదని బాధపడడంతోపాటు జిల్లాకలెక్టరుకు కూడా స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. విచారించాలని కలెక్టర్ స్థానిక ఇవోపిఆర్‌డికి పంపగా ఇంకేముంది యధారాజాతథాప్రజ అన్నచందంగా మూలనబడింది. భవనాల నిర్మాణాలంటూ దాదాపు 2వేల బస్తాల సిమెంటు ప్రభుత్వం సరఫరాచేయగా అందులో పెద్దమొత్తంలో సిమెంటును అన్యాక్రాంతం చేశారని, కొంత సిమెంటు గడ్డకట్టేంతవరకు వినియోగించలేదని గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తగా సంబంధిత అధికారులు విచారణ జరిపారని, ఎలాంటి చర్యలు లేవని గ్రామస్థులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈవిషయమై మేజర్‌న్యూస్ పదేపదే అధికారుల దృష్టికి తెచ్చినా కుంటిసాకులతో దాటవేశారు. ఆరోపణలు వచ్చినపుడు తూతూమంత్రంగా విచారణలు జరపడమేతప్ప ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఉన్నతాధికారులు కూడా ఎందుకు ఉదాసీనంగా ఉంటున్నారో అని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# చంద్రబాబు నీ నిజాయితీని నిరూపించుకో

నేను చెప్పుకునే కన్నా దేశంలో అత్యున్నత విచారణ సంస్థ సీబీఐ చెప్పిందన్నారు..అబ్బాకొడుకులు రెండేళ్లుగా తనపై చేసిన ఆరోపణలకు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. చంద్రబాబు నిజంగా నీతిమంతుడైతే తనపై ఉన్న ఏ ఒక్క కేసులోనైనా సీబీఐ విచారణ కోరాలని సవాలు విసిరారు. బురదజల్లేద్దాం..అతనే కడుక్కుంటాడు అన్నట్లుగా ఆరోపణలు చేసిన చంద్రబాబు ఆరోపణలన్నీ అసత్యాలు.. అబద్ధాలని తేలిపోయిందన్నారు. జనసేన-టీడీపీ పొత్తుకు మేం భయపడటం లేదని, తమకు ఒంటరిగా వారందరినీ ఎదుర్కొనే ధైర్యం ఉందంటున్నామన్నారు. వాళ్లకు అంత ధైర్యమే ఉంటే అందరూ కలిసి ఎందుకు ఎన్నికలకు వస్తున్నారని ప్రశ్నించారు.

# జగనన్న మాట కోసమే నరసరావుపేటకు వెళ్లా

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైనికుడిగా తనను ఆదేశించగానే నరసరావుపేట ఎంపీగా వెళ్లేందుకు అంగీకరించానని, యూట్యూబ్ ఛానల్స్ సోషల్ మీడియాలో ప్రచారం చేసేవన్నీ వాస్తవాలు కాదని మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని రాజన్న భవన్ వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను పోటీ చేసినప్పుడల్లా అనిల్ ఓడిపోతారని రకరకాల ప్రచారాలు చేశారని కానీ కసిగా పనిచేసే విజయం ఎలా ఉంటుందో వారికి రుచి చూపించానన్నారు. 2008 నుంచి తన రాజకీయ ప్రస్థానం మొదలైందని, తనను ఎంత అణగదొక్కాలనుకున్న లేచానన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి ముస్లిం మైనార్టీలకు సువర్ణ అవకాశం వచ్చిందని 2024 శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుత డిప్యూటీ మేయర్ నెల్లూరు నగర వైసీపీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ ను ఖచ్చితంగా అందరి సహాయ సహకారాలతో శాసనసభకు పంపిస్తానన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్న నెల్లూరు నగర ప్రజలు వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా సీఎం జగనన్న ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చిన ఖలీల్ భాయ్ ను గెలిపించాలని కోరారు. నగరం తన సొంత ఇల్లు అని.. ప్రజలు తన కుటుంబ సభ్యులు అని.. ఎవరిని తాను వదిలిపోవడం లేదని... కేవలం జగనన్న ఆదేశాలతో నరసరావుపేట ఎంపీగా పోటీ చేస్తున్నానని... తాను ఎక్కడ ఉన్న 24 గంటలు.. 365 రోజులు నెల్లూరు నగరం గురించి.. నగర ప్రజల గురించి ఆలోచిస్తూనే ఉంటానన్నారు.నగర ప్రజలే తన దమ్ము ధైర్యం అని... ప్రత్యేకించి ముస్లిం సామాజిక వర్గం తన గుండెకాయతో సమానమని అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఒక సామాన్యుడికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ... అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే ఖలీల్ విజయం ఖాయమని.. ఆ దిశగా అందరూ అడుగులు ముందుకు వేయాలని సూచించారు. నగర నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్లు, నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మంత్రి కాకాణీకి సిబిఐ క్లీన్ చీట్..... మండలంలో వైసిపి సంబరాలు.

**ముత్తుకూరు ,ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్)** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డికి సిబిఐ క్లీన్ చీట్ ఇవ్వడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. కోర్టు ఫైళ్ల చోరీ కేసు విషయంలో మంత్రి ప్రమేయం ఏమాత్రం లేదని సిబిఐ నిర్ధారించింది. ఈ కేసు విషయంలో మంత్రి నిజాయితీపరుడని సిబిఐ చెప్పడంతో వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుగుణమ్మ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయిలో

## ఠాగూర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ






**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** అపస్మా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన మనోహర్ రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్‌పరీక్షలో ఏఎస్ పేట లోని ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ర్యాంకుల ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ సిహెచ్ వెంకటరమణారెడ్డి కె దొరస్వామి రెడ్డిలు తెలిపారు. టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో కే .మోహన్ నరేంద్ర, వి .యశ్శిత లు సాధించినట్లు తెలిపారు ఈ మేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అపుస్మ స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం వి సుబ్బారెడ్డి అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ చేతుల మీదుగా 2000 రూపాయలు నగదు బహుమతి, షీల్డ్ , మెడల్, సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వి రమణ రెడ్డి, డైరెక్టర్ కే దొరస్వామి రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ అభినందించడం జరిగింది. పై ర్యాంకుల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు అలాగే జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వి రమణ రెడ్డి, డైరెక్టర్ కే దొరస్వామి రెడ్డి మరియు ఠాగూర్ పాఠశాల ఉపాధ్యాయ లు అభినందించారు

## తిరుపతి జిల్లా టిడిపి

## కార్యదర్శిగా శోభన్ నాయుడు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట పట్టణ బేరిపేట ప్రాంతానికి చెందిన శోభన్ నాయుడు ను తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమిన్నట్లు మాజీ ఎంపీ,నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి నెలవల సుబ్రమణ్యం ప్రకటించారు. గతం లో టౌన్ యువత అధ్యక్షుడు గా పనిచేసి పార్టి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న శోభన్ నాయుడు ని డి.వి. సత్రం పార్టీ అధ్యక్షులు సూచన మేరకు పై పదవి కి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శోభన్ నాయుడు కి నియామక పత్రం అందజేసి కేకే కట్ చేసి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పై కార్యక్రమం లో ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ నాయుడు, పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షుడు సంచీ కృష్ణయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గంగా ప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మాధవ్ నాయుడు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, జిల్లా పార్టీ కార్యదర్శులు దార్ల రాజేంద్ర, మొండెం బాబు, మాజీ కౌన్సిలర్లు గుంటూరు లక్ష్మీయ్య, చిరువెళ్ళ మునిరాజ, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాతమ్మ , సుగుణమ్మ, పార్టీ నాయకులు సురేష్ నాయుడు, విజయ కుమార్, దయాకర్ నాయుడు, వెంకటేశ్వర్లు యాదవ్, నేలవల ప్రసాద్, వాకిరీ వెంకటేశ్వర్లు,ప్రసాద్ రాజు, బల్లి ముత్యలయ్య, లక్ష్మి ప్రసన్న, ఐ.టి.డి.పి. గోపాల్ కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

# జేడి ఆశయాలను ప్రజల్లోకి తీసుకొని పోతా- ముప్పాళ్ళ



**సీతారామపురం మేజర్ న్యూస్** జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర శాఖ అధ్యక్షులు,జెడి లక్ష్మీనారాయణ ఆశయాలను ఆలోచనలను ప్రతి ఇంటికి చేరేలా చూస్తానని, ఉదయగిరి నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ కన్వీనర్ ముప్పాళ్ళ శ్రీరాముల రాజు తెలిపారు. ఆదివారం నాడు సీతారామపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాల కు స్వస్తి పలికేందుకు, జై భారత్ పార్టీ ఆవిర్భవించిన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నందమూరి తారక రామారావు పెట్టిన తెలుగుదేశం పార్టీ లో అల్లుడు చంద్రబాబు, తర్వాత మనవడు లోకేష్ ,ముఖ్యమంత్రి అవ్వాలని చూస్తున్నారని తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీలో సైతం జగన్మోహన్ రెడ్డి తర్వాత ఆయన కుటుంబ వారసులే ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీలు ఒక బీసీ, ఎస్సీ, నిజాయితీ గల వ్యక్తిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించగలవా అని సవాల్ విసిరారు.రాష్ట్రాన్ని కేవలం కొన్ని కుటుంబాలే పరిపాలిస్తే మిగిలిన ఎస్సీ, బీసీ, గిరిజన కులాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని పరిపాలించే కొన్ని కుటుంబాలే పాలకులైతే మిగిలిన వారంతా బానిసలు లాగానే మిగిలిపోవాలా అని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న కుటుంబ బానిస సంకెళ్లను తెంచేదానికోసమే జై భారత్ పార్టీ పుట్టిందని తెలిపారు. ఈ పార్టీలో అన్ని కులాలకు, అన్ని మతాలకు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందలం ఎక్కించి రాజ్యాధికారం దిశగా ముందుకు పోతామని తెలిపారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం డబ్బుతోనే గెలవాలని తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి పార్టీలు చూస్తున్నాయని దీనిని ప్రతి ఒక్క పౌరుడు గమనించాలని తెలిపారు. ప్రతి పౌరుడు ఓటు అనేది ఒక ఆయుధం లాగ ఉపయోగించుకుంటేనే, సమ సమాజం స్థాపించగలుగుతామని తెలిపారు. నియోజవర్గంలోని ఎనిమిది మండలాలలో, నీతి ,నిజాయితీ,నిబద్ధత, కలిగిన జై భారత్ పార్టీ నాయకులను తయారు చేస్తామని, బహిరంగ సభల ద్వారా కాకుండా ప్రజల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి జై భారత్ పార్టీ కన్వీనర్ ముప్పాళ్ళ రామరాజు ఇతర ఎస్సీ ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేము సిద్ధం ఓటుతో అంటున్న నెల్లూరు జనసైనికులు సభ



**నెల్లూరు మేజర్ న్యూస్** ఇటీవలే పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరిలో జనసేన పార్టీలో చేరిన సందర్భంగా నెల్లూరులో జానీ మాస్టర్ ని జనసైనికులకు పరిచయం చేస్తూ జనసైనికుల సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కిషోర్ గునుకుల పాల్గొన్నార ఈ సందర్భంగా వేములపాటి అజయ్ మాట్లాడుతూ తెలుగు తమిళ్ కన్నడ హిందీ అలాగే మొత్తం భారతదేశంలోనే ఒక పెద్ద కొరియోగ్రాఫర్ గా ఎదిగిన జానీ మాస్టర్ మన నెల్లూరు బిడ్డ అయినందుకు చాలా గర్వంగా ఉందని ఇంత పెద్ద స్థాయికి ఎదిగిన జానీ మాస్టర్ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ప్రజలకు సేవ చేయాలనే మంచి దృక్పథంతో జనసేన పార్టీలో చేయడం చాలా సంతోషంగా ఉందని చెబుతూ జానీ మాస్టర్ ని జనసైనికులకు పరిచయం చేసారు అలాగే తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు అందరం సమిష్టిగా అధిష్టానం ఆదేశానుసారం బూత్ పంచాయతి స్థాయి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్ళాలని అన్నారు రానున్న ఎన్నికల్లో జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వం స్థాపించేందుకు అందరూ కృషి చేసి జనసేన పార్టీని విజయతీరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు అలాగే కిషోర్ గునుకుల మాట్లాడుతూ జానీ మాస్టర్ కి పవన్ కళ్యాణ్ తో సాన్నిహిత్యం ఈ రోజుది కాదని పవన్ కళ్యాణ్ ప్రజా సేవ కోసం కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినప్పటి నుండి ఉందని అలాగే పవన్ కళ్యాణ్ ఎలాగైతే చిన్నప్పటినుంచి సేవాగుణం కలిగి ఉన్నారో జానీ మాస్టర్ కూడా అదే విధంగా ప్రజలకు సేవ చేయడం కోసం జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు

## నూతన భవన నిర్మాణం కోసం రూ.10 లక్షల విరాళం-పర్వత రెడ్డి బలరామి రెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు శ్రీ పర్వత రెడ్డి బలరామి రెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ వారు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ నూతన భవన నిర్మాణం కోసం రూ.10 లక్షల విరాళంగా అందజేయడం జరిగింది. ఈ చెక్కును ట్రస్ట్ వారు వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి కి అందజేయడం జరిగింది. అందుకు వారు ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ జి. స్రవంతి, సురేష్, వెంకట రమణారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, ఎల్ ఎ సి టీటీడీ టెంపుల్, కాలేజీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కావలి కాలువ రైతులతో సమావేశము..



### కావలి కాలువ డి ఈ వెంకట రమణయ్య..

**సంగం. (మేజర్ న్యూస్.)**సంగం లోని స్థానిక ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో కావలి కాలువ డి ఈ వెంకట రమణయ్య కావలి కాలువ రైతులతో సమావేశం ఆదివారం నిర్వహించారు.కావాలి కాలువ ఆయకట్టు రైతులకు సాగునీరు పంపకం విషయం పై అవగాహన కల్పించారు.సోమశిల నుండి నీటి విడుదల తగ్గుతుండటంతో రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కావలి కాలువ కింద మోటార్ల ద్వారా పండించుకునే ఏడు గ్రామాల రైతులు వారం లో నాలుగు రోజులు మాత్రమే అధికారికంగా నీటిని వాడుకోవాలని సూచించారు.రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీహరి, వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఏ ఈ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ, పునశ్చరణ శిక్షణా తరగతులు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు డివిజన్‌లోని ప్రభుత్వ వెనుకబడినతరగతుల సంక్షేమశాఖ వసతిగృహాల్లోని పదవతరగతి విద్యార్థులకు ఆదివారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో ప్రేరణ, పునశ్చరణ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కేంద్రప్రభుత్వ ఎక్స్‌టర్నల్ అఫైర్స్ ఉపకార్యదర్శి బుడిగి శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిధితగా పాల్గొన్నారు. జిల్లా బిసిసంక్షేమాధికారి వై.వెంకటయ్య, ఆత్మకూరు ఏబిసిడబ్ల్యువో ఎం.శ్రీదేవి, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్‌రమణారెడ్డి, స్థానిక బిఎస్‌ఆర్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులునాయుడులు కూడా అతిధులుగా పాల్గొన్నారు. అతిధులు ప్రసంగిస్తూ విద్యార్థుల్లో నిరంతరకృషి, పట్టుదల, ఏకాగ్రత కార్యసాధనకు అవసరమన్నారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణతా సాధనకు అందరూ యత్నించాలని వారు కోరారు. పాఠ్యాంశబోధనానిపుణులు ఉస్మాన్‌ఘనీ, చక్రపాణి, వెంకటేశ్వర్లు, మహబూబ్‌బాషాలు విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణ గావించారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## “వేదిక” ఆధ్వర్యంలో వైద్యశిబిరం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని శ్రీషిరిడిసాయిరామ్ కాలేజి ఆవరణలో ఆదివారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బిపి,షుగర్,పక్షవాత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రతి రెండునెలలకొకదపా నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో వైద్యశిబిరం నిర్వహిస్తుంటారు. ఈదపా కూడా జెవివి నాయకులు, నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల వైద్యులు డాక్టర్ ఎం.వి.రమణయ్య 108మంది వ్యాధిగ్రస్థులను పరిక్షించారు. రోగులకు రెండునెలలకు సరిపడా మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో జెవివి అధ్యక్షుడు మల్లికార్జున, ప్రధానకార్యదర్శి మురళీకృష్ణ, జిల్లా బాధ్యులు హరికృష్ణ, లక్కు కృష్ణప్రసాద్, సాధిక్‌హుస్సేన్, నజీర్‌బాషా, సంధానిబాసా, ఏటూరు ఆనంద్, ఏటూరి అనంత్, యువకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెలగపల్లి సౌజన్యంతో క్రీడా పరికరాలు బహుకరణ .

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్** .గూడూరు స్థానిక ఎమ్మెల్యే. వెలగపల్లి వరప్రసాద రావు ఆత్మీయ సభ గూడూరు నందు అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడియం నందు ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియం నందు ఉన్నటువంటి ఇబ్బందులను ఆయన పరిగణంలోకి తీసుకొని వాకర్స్ మరియు హాకీ ప్లేయర్స్ కు మరియు క్రికెట్ ప్లేయర్లకు ఆయన 50 వేల రూపాయలు క్రికెట్ కిట్టును మరియు హాకీ ప్లేయర్స్ కు స్టిక్స్ ను. మరియు. 20 జతలు షూస్ ను పంపిణీ చేశారు అంతేకాకుండా స్కేటింగ్ కి అనుకూల మైనటువంటి స్థలాన్ని 12 సెంట్లు గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణంలో నుంచి ఆయన కొంత తీసి ఇచ్చినట్టు చెప్పారు దీనికి ఆయన పడ్డ శ్రమ గవర్నమెంట్ ని ఒప్పించి ఆ 12 సెంట్లు ఇప్పించడంలో ఆయనకు ఆయనే సాటి అయింది ఆడవాళ్లకు ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్ను అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడియం నందు మరియు మగవారికి సపరేట్గా ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యే గారిదే.. ఆరోగ్యం కోసం అహల్లాదము కోసం క్రీడలు మరియు ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు పై కార్యక్రమానికి విచ్చేసినటువంటి క్రీడాకారులకు వాకర్స్ కు అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగింది అల్పాహార విందు స్పాన్సర్ చేసింది సుమన్ .రమణయ్య పై కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినటువంటి యమహా షోరూం సుబ్రహ్మణ్యం ఇండస్ట్రీ లిస్ట్ రాజా మునిగిరీష్ అందరికి ఆయన ఎంతో కృతజ్ఞత భావంతో వినంబరంగా తెలియజేశారు.

# అలుపెరుగని వైద్యసేవ... అంకితభావంతో ప్రజాసేవ...

### -పేదల వైద్యులు ప్రజానాయకులు డాక్టర్ బిఎస్ఆర్

### - రేపే వర్ధంతి కార్యక్రమం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో 3దపాలు శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించి మూడేళ్ళపాటు రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా వ్యవహరించిన, ప్రముఖ వైద్యులుగా కొనసాగి ప్రజాసేవలోమేటి, వైద్యసేవలో ఘనాపాటిగా పేరుగాంచిన డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి తుదిశ్వాసవరకు అలుపెరగని వైద్యసేవలందించిన పేదలవైద్యులుగా, అత్యంత అంకితభావంతో ప్రజలకు సేవలందించిన ప్రజానాయకులుగా పేరుగాంచారు. ఆయన 4వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈనెల6వతేదీ మంగళవారం బొమ్మిరెడ్డి కుటుంబ అభిమానులు ఘనంగా నిర్వహించనుండగా సుందరరామిరెడ్డి సోదరుడు, అమెరికాలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ టి.రామకృష్ణారెడ్డి హాజరుకానున్నారు. బొమ్మిరెడ్డి కుటుంబసభ్యులందరూ కూడా హాజరుకానున్నారు. 2020లో డాక్టర్ సుందరరామిరెడ్డి మృతిచెందగాకాంస్య విగ్రహాన్ని గత ఏప్రెల్‌లో పట్టణంలోని బిఎస్‌ఆర్‌సెంటర్‌లో ఏర్పాటుచేశారు. విగ్రహంవద్ద డాక్టర్ రామకృష్ణారెడ్డి, కుటుంబసభ్యులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించనున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు,పాలు తదితరాలను పంపిణీ చేయనున్నారు. ఆత్మకూరు పట్టణంలో, నియోజకవర్గంలో కులమతాలు,పార్టీలకతీతంగా డాక్టర్ బిఎస్‌ఆర్‌ను అభిమానిస్తుంటారు. డాక్టర్ సుందరరామిరెడ్డి తొలుత ప్రభుత్వ వైద్యాధికారిగా పనిచేసిన కొంతకాలానికి ఆత్మకూరులో స్వంతంగా బిఎస్‌ఆర్ హాస్పిటల్‌ను ఏర్పాటుచేసి ఎలాంటి ఫీజులేకుండా ప్రజలకు వైద్యసేవలందిస్తూ ఆత్మకూరు తాలూకాలోనేకాకుండా అటు ఉదయగిరి, బద్వేలు ప్రాంతాల్లో కూడా అశేషాబిమానం పొంది ప్రజావైద్యుడుగా పేరుగాంచారు. ఆయన నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు కాగా తలవనితలంపుగా 1978లో డాక్టర్ సుందరరామిరెడ్డి నేదురుమల్లి ప్రోత్సాహం,ఆహ్వానంతో రాజకీయాల్లో ప్రవేశించి ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి జనతాపార్టీ అభ్యర్థి జి.సి.కొండయ్యపై విజయం సాధించి తొలిదపా శాసనసభ్యులయ్యారు. అనంతరం ఆయన 1985లో 1989లో డాక్టర్ సుందరరామిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. 1994, 2004లో మాత్రం డాక్టర్ సుందరరామిరెడ్డి కాంగ్రెప్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిచెందారు. శాసనసభ్యులుగా ఉంటూనే ఆయన వైద్యసేవలు కొనసాగించారు. ఆయన తుదిశ్వాసవరకు ప్రజలకు వైద్యసేవలందించారు. ఆయన అత్యంత సౌమ్యుడు, వివాదరహితుడు కాగా తాను ఎమ్మెల్యేగా, ఎస్‌ఎఫ్‌సి చైర్మెన్‌గా ఉన్న సమయంలో ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమం,ఉద్యోగాల కల్పనలో అనూహ్యఫలితాలు సాధించి ప్రజాదరణ పొందారు. ఆయన అనేక వినూత్నపథకాలు ఆత్మకూరుకు సాధించారు. రాష్ట్రంలో రాజీవ్‌వాటర్‌స్కీమ్ ద్వారా జిల్లాకు ఒకేఒక్క బృహత్తర వాటర్‌స్కీమ్ మంజూరు కాగా నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు నియోజకవర్గానికి సాధించి 123గ్రామాలకు 6.65కోట్లు రూపాయలతో తాగునీరందించారు. రాష్ట్రంలో జిల్లాకొక గ్రామీణ విద్యుత్‌సహకారసంఘం మంజూరుకాగా మన జిల్లాలో ఆత్మకూరుకు మంజూరు చేయించిన డాక్టర్ బిఎస్‌ఆర్ ఇప్పగుంట ఓబుల్‌రెడ్డిని చైర్మెన్‌గా నియమింపజేసి 42మందికి ఉద్యోగాలు కల్పించారు.నియోజకవర్గంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు విద్యుదీకరణ గావించారు. జిల్లాలో 2 సిండికేట్ రైతుసేవాసహకార సంఘాలు కాగా అందులో ఒకటి ఆత్మకూరుకు సాదించిన డాక్టర్ బిఎస్‌ఆర్ ఆత్మకూరుకు ఆర్టీసీ డిపో సాధించారు.ఆత్మకూరులో ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయాలు మంజూరు చేయించారు.ఆత్మకూరుకు డాక్టర్ ఎస్‌ఆర్‌జె డిగ్రీకాలేజి సాధించారు. మహిమలూరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పెళ్ళేరులో పశువైద్యకేంద్రం మంజూరు చేయించారు.బి.ఎస్.ఆర్ ఐటిఐ, బిఎస్‌ఆర్ జూనియర్ కాలేజిల మంజూరు.వీర్లగుడిపాడు, బొటికర్లపాడులకు ప్రప్రథమంగా రోడ్డు, రవాణా సౌకర్యం కల్పించారు.ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో 20పడకలకు పెంపుకు కూడా డాక్టర్ సుందరరామిరెడ్డి ప్రత్యేకంగా కృషిచేశారు. ఆయన ప్రత్యేకంగా శ్రద్ధచూపి ఆత్మకూరు అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేయడం, ప్రజలకు ఉచితంగా వైద్యసేవలందించడంతో అశేషప్రజాదరణ పొందారు. ఆయన 2020లో వయోభారంతో మృతిచెందగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఆత్మకూరు నడిబొడ్డున కుటుంబసభ్యులు ఆయనపేరుతోనే అనాదిగా పిలువబడుతున్న బిఎస్‌ఆర్‌సెంటర్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేశారు.

# విభేదాలు విడనాడి పార్టీ గెలుపుకు కృషి చేయండి.

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.**

**కన్నుల పండుగగా స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమం.**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం.**

**స్మృతి వనం ప్రారంభోత్సవంతో నా జన్మ ధన్యమైంది.**

**కట్టా సుధాకర్ రెడ్డి.**

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రాంగం ఫలించిందని కార్యకర్తల ఆనందం.**



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి కట్టా జ్యోతి రెడ్డిల కలల ప్రాజెక్టు స్మృతి వనం ఆదివారం నాడు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మేనకూరు పరిసర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా గ్రామంలో ఆయన స్మృతి వనం ఏర్పాటు చేయాలనే తలంపుతో గత కొన్ని సంవత్సరములుగా తీవ్రంగా కృషి చేస్తున్న కట్టా సుధాకర్ రెడ్డి కల నేటితో నిజమైందని చెప్పవచ్చు. రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలను విడనాడి ఐకమత్యంగా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇదే విషయాన్ని నేను మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో శుభవార్తగా తెలియజేస్తానని పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మీద అభిమానంతో ఆయనకు గుర్తుగా సొంత నిధులతో శృతి వనాన్ని ఏర్పాటు చేసిన కట్టా సుధాకర్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబమంతా కృతజ్ఞతలు తెలియజేస్తారని, ఆహ్లాదకర వాతావరణంలో ఎంతో ఆధునికంగా ఏర్పాటు చేసిన స్మృతి వనం తన చేతుల మీదుగా ప్రారంభించడం తన అదృష్టమని పెద్దిరెడ్డి ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మేనకూరు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఆనాటి మన ప్రియతమ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన మేనకూరు సెజ్ కారణమని, మేనకూరు ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుగా స్మృతి వనం ఏర్పాటు చేయాలనే తలంపుతో తాను కృషి చేశానని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నేడు స్మృతి వనం ఏర్పాటుతో తన జన్మ ధన్యమైందని పేర్కొంటూ పార్టీలో కొంతమంది చిల్లర నాయకులు తన పైన అవాకులు చవాకులు పేలుతున్నారని అలాంటి వారికి తీవ్రంగా బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ ప్రారంభ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, తిరుపతి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, నగిరి నియోజకవర్గ పరిశీలన చిందేపల్లి మధుసూదన్ రెడ్డి, నెల్లూరు జిల్లా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మొదలగు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**యువత భవిష్యతే చంద్రబాబు లక్ష్యం.**

**- తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**

**- పరిశ్రమలు ఉంటేనే, సంక్షేమం, అభివృద్ధి**

**- గత ఐదేళ్లుగా డెవలప్‌మెంట్ నిల్**

**- ప్రస్తుత సీఎంకి అసలు ఆ ఆలోచనే ఉండదు**

**- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.**



**నెల్లూరు మేజర్ న్యూస్:**రాష్ట్రాభివృద్ధి చెందాలన్నా,యువత భవిష్యత్ బాగుపడాలన్నా,ఒక్క నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని, మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా, నెల్లూరు నగరంలోని 48,6 వ డివిజన్లలోని పొర్లుకట్ట, ఉడ్ హౌస్ సంఘం తదితర ప్రాంతాల్లో,స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నారాయణ పర్యటించారు. ముందుగా నారాయణకి తెలుగు తమ్ముళ్లు, ప్రజలు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లడుతూ ఎక్కడకెళ్లినా ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా,రాష్ట్రంలో డెవలప్ మెంట్ పూర్తిగా నిల్ అని,డెవలప్ లేకపోతే మా పిల్లల భవిష్యత్ ఏంటని ప్రజలే అడుగుతున్నారన్నారు. చరిత్రని పరిశీలిస్తే,వేల సంవత్సరాలు రాజులు పరిపాలించారని.. అప్పట్లో వాళ్లు టాక్స్ లు కలెక్ట్ చేయడం వాటితో, ఆలయాలు, కోటలు కట్టుకున్నారన్నారు. డెవలప్ మెంట్ లేకపోవడంతో ప్రజలు, పేదవాడు పేదవాడుగానే అలాగే ఉండిపోయారన్నారు. అదే విధంగా అణగారిన వర్గాల వారైతే మళ్లీ దిగువ స్థాయికి వెళ్లిపోయారన్నారు. వీటన్నింటికి ఒకటే కారణం పరిశ్రమలు లేకపోవడమేనని తెలిపారు. యువతకి ఉద్యోగాలు రావాలన్నా,వారి భవిష్యత్ బాగుండాలన్నా,రాష్ట్రంలో పరిశ్రమలు వస్తేనే సాధ్యం అవుతుందని ఆర్థిక వేత్తలు చెబుతూనే ఉంటారని తెలిపారు. అదే విధంగా వ్యాపారాస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకొని,బాగా సంపాదించుకుంటేనే,ప్రభుత్వానికి ఖజానా నిండుతుందని చెప్పారు. అప్పుడే ప్రజలకి సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పడకపోతే,పిల్లల భవిష్యత్ అంధకారమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లో వేసిన చిన్న బిల్డింగ్ అనే విత్తనమే,ఈ రోజు వేల బిల్డింగ్ లుగా డెవలప్ మెంట్ అయిందని గుర్తు చేశారు. అన్నీ రకాల పరిశ్రమలు డెవలప్ మెంట్ అయితేనే,ప్రభుత్వాలు బాగుంటాయని,ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 13 రాష్ట్రాల్లో ఒక్కో పరిశ్రమ వంతున ప్రపోజ్ చేశారని పేర్కొన్నారు. పోర్ట్ ఉన్న ప్రాంతంలో విమానాశ్రయం కూడా ఏర్పాటైతే,ఆటోమెటిగ్గా, డెవలప్ మెంట్ ఉంటుందన్న ఉద్దేశంతోనే, నెల్లూరులో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఈ ప్రభుత్వం దానిని కూడా పక్కన పెట్టేసిందని విమర్శించారు నేను అధికారంలోకి రాగానే... నెల్లూరులో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడంతోపాటు,ప్రజలకి సుపరిపాలన అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు షేక్ కరిముల్ల, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజనాయుడు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, 48వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి పిట్టి సత్య నాగేశ్వరరావు.. అధ్యక్షుడు వేలూరు పెంచాల బాబు,ఇంచార్జి వేలూరు కీర్తి,యూనిట్ ఇంచార్జి పఠాన్ నూరు ఖాన్, బూత్ కన్వీనర్ హుసేన్ బాషా, బి ఎల్ ఎ శమినా, 6వ డివిజన్ అధ్యక్షుడు కొండ ప్రవీణ్,ఇంచార్జి అన్నపూర్ణ, జనింట్ సెక్రటరీ సాయి కుమార్,యూనిట్ ఇంచార్జి రామకృష్ణ, నరహరి,బూత్ కన్వీనర్.. కెమ రవి,రాజ్యలక్ష్మి, బి ఎల్ ఎ కెమ దుర్గ,కవిత, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మరింత బలపడనున్న శ్రీసిటీ-జపాన్ వ్యాపార బంధం



1



2



3

**- ఆ దిశగా జపాన్ ప్రభుత్వం, పారిశ్రామిక సంస్థలతో శ్రీసిటీ బృందం వరుస సమావేశాలు**

**- శ్రీసిటీ ప్రగతిని ప్రశంసించిన జపాన్‌లోని భారత రాయబారి**

**తడ మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో శ్రీసిటీ–జపాన్ వ్యాపార బంధం మరింత బలోపేతం అయ్యే దిశగా శ్రీసిటీ మార్కెటింగ్ బృందం చొరవ చూపుతోంది. గత వారం టోక్యో ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పోలో పాల్గొనడంతో పాటు, ప్రస్తుతం జపాన్‌లో పర్యటిస్తూ చురుకైన మార్కెటింగ్ ప్రణాళికలను అనుసరిస్తోంది. ఇందులో భాగంగా జపాన్‌లోని భారత రాయబారి, జపాన్ ప్రభుత్వం మరియు అక్కడ పరిశ్రమలకు చెందిన సీనియర్ అధికారులతో శ్రీసిటీ బృందం సమావేశాలు నిర్వహించింది. జపాన్‌లో భారత రాయబారి సిబి జార్జ్‌తో నిర్వహించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు (పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడులు) ఆర్.వీరా రెడ్డి, జమైకాలోని జపాన్ మాజీ రాయబారి, శ్రీసిటీకి సలహాదారు మసనోరి నకనో, శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్. శివశంకర్, మరియూ డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) గోపి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. ప్రస్తుతం 28 దేశాల చెందిన 210 కంపెనీలు శ్రీసిటీలో ఏర్పాటు అయ్యాయని, అందులో జపాన్ దేశ పరిశ్రమలు 30 ఉన్నట్లు చెప్పారు. శ్రీసిటీ భారతదేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ గా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చురుకైన పారిశ్రామిక విధానాల ఫలితంగా శ్రీసిటీ మరింత వేగవంతమైన పురోగతిని సాధిస్తూ, ప్రధాన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందంటూ ఈ సందర్భంగా భారత రాయబారి ప్రశంసించారు. ఇంకా జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో), మినిస్ట్రీ ఆఫ్ ఎకానమీ, ట్రేడ్ %డ% ఇండస్ట్రీ (మెటి) లకు చెందిన సీనియర్ ప్రతినిధులతో సైతం శ్రీసిటీ అధికారులు సమావేశమై చర్చించారు. జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్లో చేపడుతున్న పనులు, శ్రీసిటీలోని జపాన్–ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఫర్ మాన్యుఫ్యాక్చరింగ్ (జిమ్) పనితీరు, ఇతర వ్యాపార వ్యవహారాలపై వీరు ప్రధానంగా చర్చలు జరిపారు. ఎస్ ఎమ్ బీ సీ బ్యాంక్, మిజుహో బ్యాంక్, జపాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సమావేశమై పెట్టుబడులు, ఇతర అంశాలపై చర్చించారు.

శ్రీసిటీ ప్రయత్నాలు మంచి ఫలితాలను సాధిస్తాయని, జపాన్ తో శ్రీసిటీ వ్యాపార బంధం మరింత బలోపేతం అవుతుందంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. జపనీస్ ప్రభుత్వ, వ్యాపార, పారిశ్రామిక సంస్థల సహకారం శ్రీసిటీ పారిశ్రామిక కేంద్రంగా మరింత ఎదగడానికి దోహదం చేస్తుందని అన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన కళాధర్ రావుకు విరమణ సత్కారం.

**కావలి మేజర్ న్యూస్:** పలు మండలాల్లో ఎంపీడీవో గా పనిచేసి విస్తరణ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన రేవురి కళాధరరావుకు ఆదివారం కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ఉద్యోగ విరమణ సత్కారాన్ని నిర్వహించారు గుడ్లూరు ఎండిఓ అమ్మిశెట్టి సుబ్బారావు అధ్యక్షతన ఈ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల డిపిఓ రమేష్ మాట్లాడుతూ, 32 సంవత్సరాలు కావలి ఉదయగిరి ప్రాంతాల్లో పంచాయతీ విభాగంలో విశిష్ట సేవలు అందించిన కళాధర్ రావు ఎలాంటి విమర్శలు లేకుండా ఉద్యోగంలో విజయవంతంగా విధులు నిర్వహించారని ఆయన మంచితనాన్ని కూడా వివరించి వివరించారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ ,విధిని నిర్వహణలో అంకితభావం చూపిన కళాధర్ నీటి యువ ఉద్యోగులకు మార్గదర్శింగా మిగిలిపోతారని ప్రశంసించారు. మంచి వ్యక్తిత్వం కలిగిన అధికారి గా కళాధర్ మండల పరిషత్ వ్యవస్థకు ఎంతో కీర్తి తెచ్చారని, కావలి ఎంపీడీవో కృష్ణమోహన్ కొని ఆడారు ఈ సన్మాన కార్యక్రమంలో కావలి మండల పరిషత్ ఏవో శ్రీధర్ బాబు, అల్లూరు మండల పరిషత్ ఏవో గోవిందరాజు, మండల పరిషత్ సిబ్బంది దీక్షితులు,గోవిందా రాజు ,ఏపిఎం కాంతారావు విశ్రాంతి రెవెన్యూ ఉద్యోగి బద్రి తదితరులు కళాధర్ రావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పాటు సహచర సిబ్బంది ఉన్నత అధికారుల సహకారంతో సేవలందించాలనే తప్ప



తన ప్రతిభ అంటూ ఏమీ లేదని తనకు ఉద్యోగం పొందడంలో సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు పలువురు పెద్దల ఆశీస్సులతో విజయవంతంగా ఉద్యోగ యాత్ర ముగించాలని తెలిపారు. అనంతరం రావు కుటుంబ సభ్యులను ఆయనను ఘనంగా సత్కరించి, విశ్రాంతి జీవితం విజయవంతంగా కొనసాగాలని తెలిపారు.

## నెల్లూరు పార్లమెంటు కార్యదర్శిగా మంచాల ప్రసాద్.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో యువకుడు ఉత్సాహవంతుడు గత కొన్ని సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ నమ్ముకుని కావలి పట్టణములను చురుగ్గా పార్టీ కార్యకర్తల్లో పాల్గొంటున్న మంచాల ప్రసాద్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నెల్లూరు పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించడం జరిగింది. మంచాల ప్రసాద్ మాట్లాడుతూ, నాపై నమ్మకంఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడానికి నాకు సహకరించిన మాలేపాటి సుబ్బానాయుడు మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మలిశెట్టి వెంకటేశ్వర్లు నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీవ్యతిరేక కార్యకలాపాలకు పాలుపడకుండా, అధిష్టానానికి లోబడి, నాయకులకు విధేయత కలిగి, యువతను బలోపేతం చేసేందుకు, రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## క్రీడాకారుడు షేక్ హుస్సేన్ ని సత్కరించిన కావ్య.



**కావలి మేజన్ న్యూస్ :**కావలి పట్టణం జెండా చెట్టు వీధికి చెందిన షేక్ హుస్సేన్ ఫిబ్రవరి రెండో తేదీన ఢిల్లీలో జరిగిన రెండవ ఐజిఎఫ్ నేషనల్ గేమ్స్ లో ఎయిర్ రైఫిల్ 10 మీటర్ల విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. హుస్సేన్ ఆదివారం పట్టణంలోనే కావ్య కృష్ణారెడ్డి కార్యాలయానికి వచ్చారు. కావలి ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి హుస్సేన్ ని శాలువా తో సత్కరించి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ, హుస్సేన్ కు ఢిల్లీలో జరిగిన ఐ జి ఎఫ్ నేషనల్ గేమ్స్ లో ఎయిర్ రైఫిల్ 10 మీటర్ల విభాగంలో మొదటి స్థానం రావడం కావలికి ఎంతో గర్వకారణమని, పట్టణ పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చినందుకు ఆయన్ని అభినందించారు. అలాగే ఇంకా సామర్థ్యం ఉన్న యువకులు క్రీడా పోటీలలో పాల్గొని కావలి పట్టడానికి మంచి ఖ్యాతి తీసుకురావాలని తెలిపారు.

# ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపిన నాయకుడు చంద్రబాబు.

**సందుకో సిమెంట్ రోడ్డు..అన్నింటా**

**అభివృద్ధికి సునీలన్నే తోడు.**

**తెలుగు గంగను తీసుకొస్తాం**

**.మెట్ట రైతాంగాన్ని ఆదుకుంటాం.**

**అందరూ ఒక్కటవుదాం.వైకాపాకు బుద్ధి చెబుదాం: తెదేపా**

**మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు.**



**చిట్టమూరు మేజర్ న్యూస్** ఒక్క ఛాన్స్ నినాదంతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న వైకాపా పాలన అంతానికి అందరూ ఒకటై బుద్ధి చెప్పాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం చిట్టమూరు మండలం చిల్లమూరులో ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు.మినీ మేనిఫెస్టోపై ఇంటింట ప్రచారం నిర్వహించి,కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రతి పంచాయితీని అభివృద్ధి పథంలో నడిపామని,మాజీ శాసనసభ్యులు చిల్లమూరు పంచాయతీ పరిధిలోని గ్రామాలలో సందుకో సిమెంట్ రోడ్డు,పక్కా గృహ నిర్మాణాలు చేపట్టి,అభివృద్ధి చేశారన్నారు. ఫ్యాను పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా చేపట్టారని ప్రశ్నించారు. ఈ ప్రాంత ఎస్సీ,ఎస్టీ,వెనకబడిన సామాజిక వర్గాల ప్రజానీకం, చిన్న,సన్న కారు రైతాంగానికి తెలుగుదేశం అధికారంలోకి రాగానే గంగ జలాలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు.ఈ ప్రాంత ప్రజల తాగు,సాగునీటి అవసరాలకు ప్రణాళికా బద్ధంగా పని చేస్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి,అప్పుల కుప్పగా మార్చి,20 సంవత్సరాలు వెనక్కు నెట్టిన వైకాపా పాలనతో విసిగి పోయిన ప్రజలు జగన్ రెడ్డిని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.చంద్రబాబు సువర్ణపాలన రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి మద్దతు తెలపాలని కోరారు.వేసవి సమీపిస్తున్న వేళ అరుంధతీ వాడ తాగునీటి బావిలో పేరుకుపోయిన చెత్తా, చెదారాలను శుద్ధి చేసేందుకు సొంత నిధుల నుండి 5వేల రూపాయలు నగుదును అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా రైతు కార్యదర్శి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,అరవ పాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,సిహెచ్ మురళీధర్,కల్లూరు మణి,ఎన్ అంకబాబు,దొడ్డగ వెంకట రమణయ్య, స్థానిక నాయకులు మునిబాబు నాయుడు,అరిగెల వామనరావు,బసవనూరు వెంకటేశ్వర్లు,సుబ్రహ్మణ్యం, అరిగెల వెంకటేశ్వర్లు,రాజేంద్ర, ఏ పవన్ లతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీని తరిమి కొట్టి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుందాం



**గూడూరు, మేజర్ న్యూస్**రానున్న ఎన్నికల్లో అరాచక వైసీపీ పాలన తరిమికొట్టాలని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. కోట మండలం సిద్దమ్మకండ్రిగ గ్రామంలో ఆదివారం జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరచకపాలనాలో అన్ని వర్గాలవారు ఇబ్బందులు పడుతున్నారని జరగబోయే ఎన్నికల్లో వైసీపీని తరిమికొట్టి జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన షణ్ముఖ వ్యూహం లో బాగంగా అమలు చేసే పదకాల వల్ల అన్ని వర్గాల వారు లబ్ది పొందుతారని తెలిపారు. అంతకుముందుగా శ్మశానానికి దారిలేదని, అంగన్వాడీభవనం లేదని, పాఠశాల పరిసరాలు సరిగా లేవని గ్రామస్థులు జనసేన నాయకుల దృష్టికి తీసుకురాగా రాబోయే జనసేన,టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం జనసేన కోట మండల అధ్యక్షులు దామారపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ వైసీపీ పాలనలో సామాన్యులు బతికే పరిస్తితి లేదని అందరి సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ కార్యక్రమాల పీఓసీ మోహన్, గూడూరు పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, కోట మండల నాయకులు గజ్జల అంకయ్య, పోలిచేర్ల కోటయ్య, వల్లూరు పరశురామ్, కోటయ్య, శ్రీనాథ్, మాతయ్య, శ్రీనివాసులు, మర్రి రాము, నగిసెట్టి సురేష్, ఏంబటి జగదీష్ పాల్గొన్నారు.

# రైతు ప్రజా సమస్యలు పరిష్కరించాలి సిపిఎం.



**ఉదయగిరి మేజర్ న్యూస్.**స్థానిక ప్రజా రైతు సమస్యల ను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఫర్దిన్ భాష డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం స్థానిక రైతు ప్రజా సమస్యల పరిష్కారం కు సిపిఎం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుత్తలూరు నుండి సీతారాంపురం వరకు నూతనంగా నిర్మిస్తున్న హైవే నిర్మాణంలో భూములు ఇండ్ల స్థలాలు కోల్పోయిన వారిని వెంటనే సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలన్నారు. అలాగే తక్షణమే పట్టణంలోని రంగనాయకుల దేవస్థానం నుండి ఆర్టీసీ డిపో వరకు సైడ్ కాలవను నిర్మించాలన్నారు. ఎందరో శివాలయం కు దర్గాకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కు వెళ్లే వృద్ధులు వాకర్లకు రోడ్డుపైన మురికి నీరు ఇబ్బంది కలిగిస్తుందని తక్షణమే సైడ్ కాలువలు నిర్మించి రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరుని నిర్మూలన సైడ్ కాలు నిర్మించాలన్నారు. ప్రధానంగా సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య భవనం ప్రాంతంలో చెత్త నిలవను తొలగించి చెత్తకుండీని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వీధుల్లో చెత్త నిలవలు ఉండే ప్రాంతంలో కూడా చెత్తకుండీలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఆనకట్ట ట్యాంకుబండు పై వాకర్స్ కి విశ్రాంతి ఉద్యోగులకు సాయంత్రం సమయంలో విషసర్పాల తో ఇబ్బందికరంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. నెల్లూరు రోడ్ లోని సిపిఎం కాలనీలు బీసీ కాలనీ అనే ప్రాంత ప్రజలకు ప్రయాణం చేసేందుకు బస్ షెల్టర్ ను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట డివిజన్ సెబ్ ఇన్చార్జిగా బ్రహ్మనాయుడు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్** వన్ టౌన్, రూరల్ ఎస్ఐగా పని చేసిన వేటూరి బ్రహ్మనాయుడు ఇప్పుడు మళ్లీ గూడూరు డివిజన్ నాయుడుపేట సబ్ డివిజన్ కి సెబ్ ఇన్చార్జ్ గా నియమించారు. గూడూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంధ్యారాణికి యోగ విభాగంలో నోబెల్ వరల్డ్ రికార్డ్



**గూడూరు రూరల్, మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరానికి చెందిన వసంత యోగ అకాడమీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నవంబర్ నెలలో ఆన్లైన్లో నిర్వహించిన యోగా పోటీలలో గూడూరు పట్టణానికి చెందిన సంధ్యారాణి సూర్య నమస్కారాలు విభాగంలో నోబెల్ రికార్డు రికార్డు స్థాధించారు.సూర్య నమస్కారాలు నాన్ స్టాప్ గా 108 సార్లు అతి తక్కువ సమయంలో చేయడంతో ఆమె నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించినట్లు న్యూఢిల్లీకి చెందిన ఆ సంస్థ నిర్వాహకులు ప్రకటించారు. గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సతీమణి కావడంతో సంధ్యారాణికి సర్వత్రా అభినందనలు వస్తున్నాయి. గూడూరు పట్టణంలోని ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగ అలవాటు చేసుకోవాలని అభిలాషించారు.

## జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

**గూడూరు, మేజర్ న్యూస్** ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం జరిగిన సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం సదస్సులో విలేకరులపై వైసీపీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జమాలుల్లా అన్నారు. ఆదివారం స్థానిక టవర్ క్లాక్ సెంటర్లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గూడూరు విలేకరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్ లు మాట్లాడుతూ సాక్షాత్తూ సీఎం సభలో విలేకరుల క్యాబిన్ వద్ద చొచ్చుకొచ్చిన వైసీపీ కార్యకర్తలు జర్నలిస్టులపై దాడికి పాల్పడం దారుణమన్నారు. సమాజ హితం కోసం పనిచేసే విలేకరులపై దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, ఏఐటీయూసీ నాయకులు జీ. శశి కుమార్, ఎంబేటి చంద్రయ్యలు మాట్లాడుతూ పాత్రికేయులపై దాడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అనంతరం జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలి, జర్నలిస్టులకు న్యాయంచేయాలంటూ నినాదాలు చేశారు.

# కోడికత్తి శ్రీను విడుదలకు గవర్నర్ జోక్యం కల్పించుకోవాలి

## దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి.

**బోగోలు మేజర్ న్యూస్:**–కోడికత్తి శ్రీను విడుదలకు గవర్నర్ జోక్యం కల్పించుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. బోగోలు బిట్రగుంటలోని అంబేద్కర్ విగ్రహానికి కోడికత్తి శ్రీనును వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం అందచేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కోడికత్తి శ్రీను అను అతను విశాఖపట్టణం విమానాశ్రయంలో జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిచేసారని ఆరు సంవత్సరాల నుంచి జైలులో ఉన్నారని తెలిపారు. బెయిల్ ఇవ్వకుండా అక్రమంగా జైలులో పెట్టించారని కోడికత్తి డ్రామా బయట పడుతుందని జైలులో నుండి బయటకు రానివ్వకుండా ఉన్నారని ఆరోపించారు. ఒక దళితుడు విషయంలో ముఖ్యమంత్రి ప్రధాన సాక్షిఅని తెలిపారు. అక్రమంగా 1600మందిని పైగా వివిధ కేసుల్లో జైలులో పెట్టించారని తెలిపారు. దళితులకు జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. దళితులు, గిరిజనులపై హత్యలు, అత్యాచారాలు జరగడమే కాకుండా ఇలాంటి డ్రామాలలో దళితులను వాడుకొని కేసుల్లో ఇరికిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు గవర్నర్ ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకొని కోడికత్తి శ్రీనును బెయిల్‌పై విడుదల చేయాలని వారికుటుంబానికి రక్షణ కల్పించాలని జైలులో కూడా కోడికత్తి శ్రీనుపై హత్యాయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది ప్రభుత్వంతో ముడిపడిరదన్నారు. నా




ఎస్‌సిలు, నా బిసిలు అంటున్న జగన్‌మోహన్‌రెడ్డి కోడికత్తి శ్రీను దళితుడు కాదా అని ప్రశ్నించారు. ప్రధమ సాక్షి జగన్‌మోహన్‌రెడ్డి కావడంతో కోర్టుకు హాజరై వాగ్మూలం ఇవ్వాలని కోరారు. దానికి గవర్నర్ జోక్యం చేసుకొని కోడికత్తి శ్రీనును విడుదల చేయాలని తెలిపారు. లేనిచో రాష్ట్ర మంతా ఉద్యమిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సాదు ప్రసాద్, ఆత్మకూరు తేజ, పత్రి రవికుమార్, బత్తిన ఆనందం, చౌటూరి లక్ష్మయ్య, దళిత, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# ఆగిన అభివృద్ధిని కొనసాగించాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

**బెంగళూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటా**

**బెంగళూరు నగరంలో నివసిస్తున్న ఉదయగిరి నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమావేశ కార్యక్రమ ముఖ్యఅతిథిగా పాల్గొన్న**

**-శ్రీ బొల్లినేని వెంకట రామారావు గారు**



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు గారి అధ్యక్షతన బెంగళూరు నగరం కళ్యాణ్ నగర్ లో గల కొంకణ్ సముదాయ భవనం నందు ఉదయగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకుల కార్యకర్తల
ఆత్మీయ సమావేశ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో బెంగళూరులో వ్యాపార ఉద్యోగరీత్యా తమ జీవనోపాధి కోసం వచ్చిన వారు దాదాపు పెద్ద ఎత్తున 1500 మంది హాజరవడం జరిగింది కార్యక్రమంలో బొల్లినేని మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అభిమానంతో ఈ కార్యక్రమమునకు వచ్చిన నియోజకవర్గ తెలుగు ప్రజల ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ చాలా సంతోషం అని అన్నారు ముఖ్యంగా ఈ సమావేశానికి గల కారణం గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మాత్రమే ఉదయగిరి నియోజకవర్గం లో 2014 -2019 మధ్య ఉదయగిరి, వింజమూరు పట్టణాలలో హాస్పిటలతో సబ్ స్టేషనన్స్, నియోజకవర్గానికి మూడు నేషనల్ హైవేలు తెచ్చిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే చెందుతుందని, కొండాపురం మండలంలో చింతల దేవి ప్రాజెక్టు తెచ్చినాను అని మరియు నియోజకవర్గం లో 3600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమలు చేశానని, వైసీపీ వచ్చిన తర్వాత ఎక్కడ కూడా అభివృద్ధి అనే మాట లేదు అని మరియు కావున రెండు నెలలలో జరగబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కలిసి మీ గ్రామాలకు కలసి వచ్చి తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించలని ఉదయగిరిలో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఉదయగిరిలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమ తీసుకొస్తానని ఉదయగిరిని పర్యటక రంగంగా చేస్తానని ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తానని తెలిపారు అదేవిధంగా బెంగళూరులో నివసిస్తున్న ఉదయగిరి ప్రాంత వాసులకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా ముందు ఉంటానని తెలిపారు కావునా ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేసి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించలని తెలిపినారు
కార్యక్రమంలో బొల్లినేని కుమారుడు ధనుష్ మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్ కోడ్ లోపు నాన్న గారి చేతులమీదుగా 25 -30 మందికి ఉపాధి కల్పించే విధంగా ఒక సాఫ్ట్వేర్ రంగాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపినారు కార్యక్రమ నిర్వాహకులు మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకట రెడ్డి, దుత్తలూరు మండల పార్టీ అధ్యక్షులు పేలపూడి వెంకటరత్నం, కోన్ల వెంకటేశ్వర్లు(%ఖం=%), మరియు కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరి కృష్ణ వరికుంటపాడు మండల పార్టీ అధ్యక్షులు మధు, ఓంకార్, దుత్తలూరు మాజీ ఎంపీపీ రవీంద్రబాబు జనసేన, చింతల శ్రీనివాసులు నియోజకవర్గ పరిశీలకులు వెంకటేశ్వర్లు, రవీంద్ర తదితర తెలుగుదేశం పార్టీ జనసేన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు లో జనార్ధన్ రెడ్డి విగ్రహా ప్రతిష్టకు స్థల పరిశీలన

**వాకాడు మేజర్ న్యూస్** . వాకాడు లోని స్వర్ణముఖి బ్యారేజీ సమీపంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహ%శీ% ఏర్పాటు చేసేందుకు ఆయన తనయుడు వై కా పా తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి స్థల పరిశీలించారు. ఆదివారం రాంకుమార్ రెడ్డి బ్యారేజ్ ముందు ఉన్న స్థలం ను ఇంజనీరింగ్ సిబ్బందితో స్థానిక నేతలతో ఆ స్థలమును క్షుణ్ణంగా పరిశీలించి, రానున్న రోజుల్లో ఎలాంటి ఇబ్బందులేకుండా అధికారులతో ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.అదేవిధంగా మరెన్నో చోట్ల కూడా తన తండ్రి జనార్దన్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు స్థలం పరిశీలనలో ఉన్నారు. త్వరితగతిన తన తండ్రి విగ్రహం ప్రతిష్టకు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి భారీ స్థాయిలో ఏర్పాటు చేయనున్నారు..ఆయన వెంట వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ పవన్, వాకాడు సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,వాకాటి రవికుమార్, గూడూరు సుధాకర్ రెడ్డి ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వృద్ధురాలిని గొంతు నలిపి హత్య..

## చాకచక్యంగా హత్య కేసు చేదించిన పోలీసులు..

## వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి కోటారెడ్డి.. సీఐ రవి నాయక్..



**సంగం. మేజర్ న్యూస్.** వృద్ధురాలు హత్య కేసును పోలీసులు చాకచక్యంగా చేదించి నినుతుడను శనివారం డి.ఎస్.పి కోటారెడ్డి సీఐ రవి నాయక్.ఎస్సై నాగార్జున రెడ్డి, విలేకర్ల సమక్షంలోహాజరు పరిచి అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా సంగం మండలం తలుపురుపాడు గ్రామంలో మస్తాన్ బి అనే వృద్ధురాలి మర్డర్ కేసులో ఆన్సర్ భాష అనే ముద్దాయిని సంగం పోలీసులు అరెస్ట్ చేశారు.సంగం సర్కిల్ కార్యాలయం లో డీఎస్పీ కోటారెడ్డి కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.ముద్దాయి ఆన్సర్ భాష బంగారు నగలు కోసం వృద్ధురాలు మస్తాన్ బీ నీ గొంతు నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సంగం పోలీస్ లు బుచ్చిరెడ్డిపాలెం బస్టాండ్ లో అనుమానాస్పదంగా ఉన్న ముద్దాయి ఆన్సర్ భాషను అరెస్ట్ చేశారని తెలిపారు. అతని వద్ద నుండి ఎనిమిది సవర్ల బంగారు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆన్సర్ భాష పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ముద్దాయిని కోర్టుకు హాజరు పరిచామని తెలిపారు. హత్య కేసు చేదించడంలో ప్రతిభ ఘనపరిచిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, ఎస్ఐ నాగార్జున రెడ్డి ,సిబ్బందిని ఆయన అభినందించారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం



**గూడూరు, మేజర్ న్యూస్**ప్రమాదవ శాత్తు రాయిపై పడి తలలో రక్తం గడ్డ కట్టి హాస్పిటల్ ఐసీయూ లో ఉన్న పేద వ్యక్తి వైద్యం కోసం 25 వేల రూపాయలను రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు అందజేశారు.తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం.తనియాలి గ్రామానికి చెందిన మొండెం మునిరాజ 34సం"అనే వ్యక్తి పది రోజుల క్రితం కూలిపని చేసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదవ శాత్తు రాయిపై పడడంతో తలకి బలమైన గాయమై ఆ భాగంలో రక్తం గడ్డకట్టింది. అప్పటినుంచి నెల్లూరులోని ఎనల్ హాస్పిటల్లో వైద్యం అందిస్తున్నారు.పేదవారు కావడంతో రాజనేని రమణాయుడు చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు ట్రస్టు సభ్యులైన బాబు,భాస్కర్ల ద్వారా హాస్పిటల్లో ఉన్న బాధితుని భార్య మల్లేశ్వరికి 25 వేల రూపాయలను అందజేశారు.

## నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు జిల్లా సలహా మండలి సభ్యుడుగా శ్రీనివాస్ యాదవ్.

గూడూరు రూరల్.మేజర్ న్యూస్. నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు జిల్లా సలహా మండలి సభ్యులు గా గూడూరు పట్టణానికి చెందిన గుమ్మడి శ్రీనివాస్ యాదవ్ నియమిస్తూ నెహ్రూ యువ కేంద్రం డైరెక్టర్ నితీష్ కుమార్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరులో యువమోర్చాలో కీలకంగా ఉన్న శ్రీనివాస్ యాదవ్ సేవలు గుర్తిస్తూ నామినేటెడ్ పోస్ట్ ఇవ్వడంపై పలువురు సన్నిహితులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు.






### -ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం.
### - కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ- ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.

**నెల్లూరు మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అప్రమత్తంగా ప్రయాణిస్తేనే సురక్షితంగా గమ్యం చేరుకుంటామని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వరకు విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించి, ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాలను రోడ్డున పడేస్తుందని, ఈ విషయాన్ని గుర్తుంచుకొని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆయన సూచించారు. ర్యాష్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా కారు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించకపోవడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ప్రయాణించడం, మద్యం తాగి వాహనం నడపడం వంటి అజాగ్రత్త, నిర్లక్ష్యపు చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. గత ఏడాది జిల్లాలో 498 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, దేశంలో సంభవిస్తున్న మరణాల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు వల్లే జరుగుతున్నాయని ఎస్పీ వివరించారు. అన్ని మనకు తెలిసిన విషయాలే అయినప్పటికీ నిర్లక్ష్యం, అశ్రద్ధ వలన పెద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. దీంతో సక్రమంగా ప్రయాణిస్తున్న వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించి అందరూ సురక్షితంగా ఇళ్లకు చేరుకునేలా ప్రయాణం చేయాలన్నారు. మన పైన మన కుటుంబాలు ఆధారపడి ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకొని సురక్షిత ప్రయాణం వైపు అందరూ పయనించాలన్నారు. తొలుత జిల్లా రవాణా శాఖ అధికారి చందర్ రోడ్డు ప్రమాదాలు- నివారణ చర్యలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొల్లినేని గిరి నాయుడు,జిల్లా ప్రజా రవాణా అధికారి శేషయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, కిమ్స్ వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భాష్యంలో తల్లితండ్రులకు ఫిట్‌నెస్‌పై అవగాహన సదస్సు.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు పట్టణంలోని ఏసీ నగర్ లో ఉన్న భాష్యం పాఠశాలయందు ఆదివారం తల్లి తండ్రులకు ఉల్లాసంగా వివిధ రకముల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ వై వాసవి రెడ్డి విచ్చేశారు . ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ వై వాసవి రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో ఎంతో మంచి ఆరోగ్యం పొంద వచ్చు, గెలుపు ఓటములు సమాన భావంవతో స్వీకరించే మంచి గుణం అలవడుతుంది అని తెలిపినారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ వై ఉదయ్ కుమార్, చాంప్స్ ప్రధానోపాధ్యాయురాలు సుగ్నిజా, వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్, ఇతర ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ స్మృతి వనం ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

### కట్టా. సుధాకర్ రెడ్డి కల వైయస్సార్ స్మృతి వనం.









**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా మేనకూరులో సెజ్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి తన స్వంత నిధులు కోటి యాభై లక్షల రూపాయలు వెచ్చించి సకల సౌకర్యాలతో భావితరాలకు గుర్తుండే విధంగా నిర్మించిన వైయస్సార్ స్మృతి వనాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. అలాగే వైయస్సార్ స్మృతి వనం ప్రాంగణంలో నిర్మించిన డిజిటల్ లైబ్రరీ, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, బల్క్ మిల్క్ డ్రగ్ యూనిట్ భవనాలను మంత్రి ప్రారంభించారు. తొలుత వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మలను,కట్టా సుధాకర్ రెడ్డి, నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డిలు ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి వైయస్సార్ స్మృతి వనాన్ని తన సొంత నిధులతో నిర్మించడం పట్ల సుధాకర్ రెడ్డి ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందించారు. కట్టా సుధాకర్ రెడ్డి తన సొంత నిధులతో ఆయన తల్లి సంపూర్ణమ్మ పేరుతో వైయస్సార్ స్ఫూర్తి వనం నిర్మించడం అభినందనీయమన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెట్ట భూములైన మేనకూరు ప్రాంతంలో సెజ్ ను ఏర్పాటుచేసి ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని కొనియాడారు. కట్టా సుధాకర్ రెడ్డి తండ్రి రామచంద్ర రెడ్డి తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని, ఆయన తదనంతరం సుధాకర్ రెడ్డి కుటుంబంతో సత్సంబంధాలు కొనసాగుతున్నాయి అన్నారు. సుధాకర్ రెడ్డి కి ఆవేశం ఎక్కువ అయినప్పటికీ మంచి హృదయం కల వ్యక్తి అని కొనియాడారు. వైసిపి పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో సుధాకర్ రెడ్డి పని చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సుధాకర్ రెడ్డి కృషి చేస్తారని సీఎం జగన్మోహన్ రెడ్డికి తన తరపున తెలియజేస్తున్నానని అన్నారు. ఎంపీ గురుమూర్తి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుటుంబ పెద్దలు లాగా చిన్నచిన్న అరమరికలు ఉంటే సర్ధిపెట్టి, అందరినీ కలుపుకుని పోవాలన్నారు. వీలుకాని పరిస్థితిలో తానే వచ్చి పార్టీ నాయకులందరితో చర్చించి, పరిష్కరించడంతోపాటు పార్టీ విజయం కోసం దోహదం చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు స్థానిక నాయకుల కృషి సహకారంతోనే గెలుపొందుతారని గుర్తు చేశారు. గెలిసిన అనంతరం అందరినీ కలుపుకొని పోవాలని, అలా కాకుంటే మరో ఐదు సంవత్సరాలు తర్వాత పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల నోటిఫికేషన్ లోపల ఎమ్మెల్యే,ఎంపీలు స్థానిక నాయకుల అందర్నీ కలిసి, ఐక్యంగా పార్టీ విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తానే వచ్చి పరిష్కరిస్తానని అన్నారు.ఎమ్మెల్యేలు ఎంపీలు గెలిపే జగన్మోహన్ రెడ్డి గెలుపని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకపోతే ఎలాంటి పరిస్థితులు ఉంటాయో గుర్తుంచుకోవాలన్నారు. అరమరికలు సర్దుకుని ఐక్యంగా పనిచేయాలని సూచించారు. స్థానిక నాయకులు ఐక్యంగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, గెలిచిన తర్వాత ఎమ్మెల్యేలు ఎంపీలు బాధ్యతాయుతంగా ఉంటూ నియోజకవర్గంలో అందర్నీ సంతృప్తిపరిచే విధంగా పని చేయాలన్నారు. అలా చేయనప్పుడు పార్టీ పరంగా పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు. మేనకూరు పంచాయతీలో 32.5 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. అలాగే 8 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. మేనకూరు ప్రాంతంలో వైసీపీ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని సూచించారు. బాధ్యతగా లేని అనేకమంది ఎమ్మెల్యేలకు రానున్న ఎన్నికల్లో సీట్లు రాకపోవడానికి గుర్తు చేశారు. మంచి చేసిన వారిని,చెడ్డ చేసిన వారిని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు, కట్టా జ్యోతి రెడ్డి, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, మేనకూరు సర్పంచి సిహెచ్ సురేష్, వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, కట్టా కోటారెడ్డి, వైసీపీ నాయకులు సిందేపల్లి మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పిందుకూరు మధుసూదన్ రెడ్డి పలువురు వైసీపీ నాయకులు, అధికారులుపాల్గొన్నారు